స్వచ్ఛమైన స్వాతిముత్యంలా మిలమిలా మెరిసిపోతోన్న ఇరవై ఏళ్ల యౌవనం! పక్క బంగళా మేడ గది గుమ్మం వద్ద పాలరాతి శిల్పంలా నిలబడి వుందామె. అప్పుడే స్నానం చేసి వచ్చిందేమో ఒంటిపై టర్కీ టవలు చుట్టుకుని వుంది. వట్రువసుడిలా వున్న బొడ్డు వద్ద టవల్ని అదిమి జారవిడిచింది. రెండు కలువ మొగ్గల అంచున నిలిచిన కిస్‌మిస్‌ల ద్వారా జంట మెరుపులు మన్మథ బాణాలై నా గుండెల్లోకి దూసుకుపోయి ఒళ్లు జలదరించింది. ఆ వీనస్ అధరాలపై సన్నని దరహాస చంద్రిక వెల్లివిరిసింది. అలా నా గుండెని జల్లెడగా తూట్లు పొడిచి అదృశ్యమయ్యింది, ఆ అప్సరాంగన.

ఇట్టు రియర్!!

'భాతే'

ఇదంతా కనురెప్పపాటు కాలంలో జరిగిందంటే ఎవరైనా నమ్మగలరా? కరిమబ్బు అంచులపై వెండి జల తారు మెరిసి, ఒక అంధ యుగం లోంచి స్వర్ణ యుగంవైపు ఆ క్షణం నన్ను పరుగులు తీయిస్తుందని నాకేం తెలుసు? డ్రైవరు తెరిచివుం చిన బేక్‌సీట్లో నేను కూర్చోగానే మా కారు మా బంగళా పోర్టికోలోంచి అభిసారికలా బయల్దేరింది.

దానితోపాటుగా నా ఆలోచ నలు కూడా దౌడుతీయసాగాయి. ఎన్నడూ లేనిది "పరస్త్రీ" వైపు అలా మాశానేమిటి? ఛ ఛ – నేను చూడ టమేమిటి? ఆ అమ్మాయే చూపిం చింది – ఐతే మాత్రం ఆ శిల్ప లావణ్యం నా కళ్లల్లో పడి కరిగిపో యిందా? లేదు! నా మనోఫలకంపై గాఢంగా ముద్రించబడిందేమిటి?

బిజినెస్ నా ఫస్ట్‌లవ్ – గత రెండు దశాబ్దాలుగా. పాతికేళ్ల వయసులో వచ్చీరాని మేనేజిమెంటు జ్ఞానంతో ప్రారంభించి కోట్లకి పడగెత్తి పెద్ద సామ్రాజ్యం నిర్మించాను. క్షణం తీరు బడి వుంటే పైసని రూపాయి చేసే మార్గం కోసం అన్వేషిస్తూ వుంటాను. సదా విస్కీలో మునిగి తేలుతూ కాల్‌గరల్సు కౌగిళ్లలో కరి గిపోతూ, "వైఫ్ స్వాపింగు గేమ్సు"లో థ్రిల్ అనుభవించే మా బిజినెస్ సర్కిల్సులో కూడా నాకు "జంటి ల్మన్" అనే బిరుదు వుంది. కారణం – నేను లెమన్ జ్యూస్ తాగు తాను. మా యంగ్ బ్యూటీ సెక్రట రీని ఎన్నడూ "మృగదృష్టి"తో చూడ లేదు. నా మగతనం కేవలం మా ఆవిడ సొంతం – ఆవిడ నన్ను అన్వర్థ నామధేయం! నమ్మకపోయినా సరే!

అటువంటిది ఈ రోజు నా వయ సులో సగం కూడా లేని లేత వయసు, చిన్నది – క్షణం పాటైనా – నా మనసు దోచుకున్నదీ అంటే ఏమనుకోవాలి? "షిట్" – ఈగల్లా ముసురుతున్న ఆలోచనలకి ఫుల్ స్టాపు పెట్టకపోతే ఎం.డీ.గా కంపెనీ బడ్జెటు సమావేశానికి ఎలా అధ్య క్షత వహించగలను?

ఏసీ రూంలో మెత్తటి ఎగ్జిక్యూ టివ్ రివాల్వింగు ఛైర్‌లో కూర్చుని ఫైల్సు చూస్తుండగా ఫోను మోగింది. "హల్లో" – అతి మధురమైన వీణా నాదం ప్రకంపనాలు మలయ పవన వీచికల్లా నా హృదయ తంత్రుల్ని మీటసాగాయి.

"హలో పురుషోత్తమ్ స్పీకింగ్ – ఏం కావాలి?" అడిగాను.

"మీరే కావాలి"

ఖంగు తిన్నాను.

"మీరెవరు?"

"మీ పక్కింటి సౌదామినిని"

"అంటే అర్థం మెరుపుతీగ గదూ? "థాంక్సు"

"హౌ కెనై హెల్ప్ యూ?"

"బై హోల్డింగ్ మీ టైట్ అండ్ కిస్సింగ్ మీ"

"మీరు పొరబడుతున్నారు. నేను అలాటివాణ్ణి కాదు. మగవాళ్లకి కూడా సౌశీల్యం ముఖ్యమని వాదించే వాళ్లలో నేను ఫస్ట్. పైగా నాకు మీ వయసు కూతురు వుంది. స్టేట్సులో చదువుకుంటోంది."

"మీరొక మేఖో మేన్ – మీలో కరిష్మా వుంది. మీలోని ఏనిమల్ మేగ్నెటిజమ్ మీకు నన్ను బందీని చేసింది. ఈ విరహాగ్ని జ్వాలలకి మీ చుంబనమే నవనీతం"

"మీరడిగేది అధర్మం! మీ మంగ ళసూత్రాలని అడగండి చెపుతాయి"

"అవి ఎక్కడ వేళ్లాడుతున్నాయి సార్? లేత అరుణ కిరణాలు సోకగా పసిడికాంతులీనే హిమగిరి శృంగాల మధ్యలోయలోనా?"



"మరు వెయ్యి చెప్పండి – లక్ష చెప్పండి! మన మధ్య వుండే లక్ష్మణ రేఖని నేను దాటను – మిమ్మల్ని దాటనివ్వను"

"సరే! సముద్రం చెలియలికట్ట దాటే రోజు రాకపోదు! అంతవ రకూ బై!" కిసుక్కున నవ్వి ఫోను పెట్టేసింది.

ఏమిటీ ధాష్టీకం? ఓ అమ్మాయి నన్ను రేప్ చేస్తానని బెదిరిస్తోంది? చెవుల్లోంచి వేడి వేడి గాడ్సులు వీస్తుండగా ఏసీ రూమైనా నాకు చెమటలు పట్టేస్తున్నాయి.

* * *

ఆ తర్వాత దాదాపు నెలా పది హేను రోజులపాటు నాకు ఊపి



రిపీట్చే వ్యవధి కూడా లేకుండా పోయింది. మా ఆవిడ వారం రోజులపాటు పుట్టింటికి వెళ్ళింది – అదొక రిలీఫ్. నేనున్న సర్కిల్లో ఇతర బిజినెస్‌మెన్ ప్రవర్తనలతో ఎప్పుడూ నన్ను పోల్చి చూస్తుంది. నేను తాటిచెట్టు కింది నిలబడి పాలు

బద్ధకంగా ఒళ్లు విరుచుకుని చేతులు చాచి నన్ను ఆహ్వానిస్తోంది. ఆ హంగామాలో వన్‌పీస్ నైటీ నేలకి జారి ఆమె బర్త్‌డే బేబీగా సాక్షాత్కరించింది. ఆ అమ్మాయి అందం ముందు "వీనస్–డీ–మెలో" బలాదూర్. నా గుండె లటుక్కున ఊడి మా మధ్య వున్న గ్లాస్ పేనెల్పు చీల్చుకుని శిరీషకుసుమ పేశలమైన ఆమె తనూలతకి అతుక్కుపోయింది.

అసంకల్పితంగా, నిర్లజ్జగా ఆమె అందాన్ని ఆస్వాదిస్తూ చేష్టలుడిగి అలా ఉండిపోయాను. నా పరాజయాన్ని చూసి విజయసూచకమైన ఆమె నవ్వు కపిధ్వజంలా ఎగురుతోంది.

అక్కడ లైటు ఆరింది. కమ్మని కల చెదిరింది. నన్ను నేను సంబాళించుకునేలోగా ఏకాంతపు నిశ్శబ్దంలో మోగిన ఫోను గణగణతో తుళ్లిపడ్డాను.

"హల్లో" – అదే వీణానాదం! వెలుతుర్లో స్నానమాడుతున్న నన్ను చీకట్లోంచి నగ్నంగా పలకరిస్తోందామె.

"హలో" – నా గొంతు తడారిపోయింది.

"ఎలా వుంది షో? బాగా ఎంజాయ్ చేశారా? అదేం వుంది? మధు పాత్ర అంచు మాత్రమే! నా అధర సుధారసపానం చేసినప్పుడుంటుంది అసలు మజా! పూర్తి నిషా! వస్తారా?"

"మీ పద్ధతి బాగాలేదు. ఎక్స్‌ట్రా మేరిటల్ సెక్సుగాని, ఎఫెయిర్స్‌గాని

తాగుతున్నా కల్లు తాగుతున్నాననే ఆమె భావన. దానికి తోడుగా నాకు స్త్రీ వ్యసనం వుందేమోననే భయంకరమైన అనుమాన పిశాచం ఆవిడకి నేస్తం.

ముందుగా నేనొక అమ్మాయిని చూస్తున్నానని భావిస్తుంది. ఆ భావనకి తన ఊహలు జోడించి సెవెంటీ ఎం.ఎం. సిక్స్ ట్రేక్ స్టీరియో ఫోనిక్ సరౌండు పొండు స్పెషల్ ఎఫెక్ట్సుతో కలరు పిక్చరు ఊహించేస్తుంది.

అక్కడి నుండీ నేను ఏం చేసినా అనుమానమే! తన ఊహలే నిజాలని ప్రగాఢంగా నమ్ముతుంది. దానినే పారనాయిడ్ సైకాలజీ అంటారేమో?

వెధవది – కనీసం సిగరెట్ తాగడంగాని, వక్కపొడి గాని నాకు అలవాట్లు లేవే? ఆవిడదొక "ఫూల్స్ పేరడైజ్!" నేనేం చెయ్యగలను?

సప్లర్ కానిచ్చి కాసేపు కంప్యూటర్‌తో ఛెస్ ఆడి, విశ్వనాథవారి "దిండు కింది పోకచెక్క" నవలలో మునిగాను.

అర్ధరాత్రి – శరన్మాసం – చంద్ర కాంతి. ప్రకృతి రసమయంగా పులకిస్తున్నవేళ మంద్రమంద్రంగా మలయమారుతాలు స్టీరియోలో నుండి వీణానాదాన్ని మోసుకుని వచ్చాయి. ఊహాలోకంలో నుండి నిజ జగత్తుకి నేను వస్తున్న తరుణంలో పక్క బంగళా బెడ్‌రూంలో లైట్లు వెలిగాయి. పల్చటి నైటీలో ఇంకెవరు? ఆ అమ్మాయే! నా వైపు చూస్తూ

వెస్ట్రన్ కల్చరులో కద్దు – మన భారతీయ సాంప్రదాయానికి అవి విరుద్ధం!"

"మీరు ఇక్ష్వాకుల నాటి సూత్రాలు చెప్తున్నారు. దేశ కాల పరిస్థితులని బట్టి విలువలు మారిపోతాయి. మారుతున్నాయి కూడా!"

"ఏమో! ఐనా నాకు తెలీక అడుగుతాను – మనది స్వల్ప పరిచయమైనా సరే! మీ భర్త వల్ల మీకు సుఖం లేదా? నా వెంట పడ్డారు?"

"అయ్యో రామా! లేకేం? ఆయన కాక్కోకమే నేర్పుతారు. కాని, అది చాలదు. మీరు సాక్షాత్తూ వాత్స్యాయనులు కదా! రుష్యశృంగుడి వేషం మాని రండి. చలేస్తోంది."

"మీ వయసు అమ్మాయి నా వెంటపడిందంటే చాలా కారణాలుంటాయి – మీ "ఎలెక్ట్రా కాంప్లెక్సు' ' కావచ్చు. నా ఎఫీమ్మెంట్సు కావచ్చు. మనం నాగరికులం. అడివి మనుషులం కాదు. అందు వల్ల మీ మనసుకి కంట్రోలు అవసరం."

"నేను అందంగా, ఆకర్షణీయంగా లేనా?"

"అని ఎవరన్నారు? మీరు తలుచుకుంటే క్షణంలో 'మిస్ ఇండియా'గా నెగ్గగలరు."

"నాలో స్త్రీత్వం లేదా?"

"ఆనెస్ట్‌గా చెప్పాలంటే – మిమ్మల్ని చూసేకొద్దీ, మీ గురించి ఆలోచించేకొద్దీ నా మనసు వశం తప్పతోంది. కాని..."

"మరింకేమిటి ఆలశ్యం? మీరు ఎందుకూ చెందని "వేల్యూస్" భ్రమలో పడ్డారు. కాస్త నిదానంగా కళ్లు తెరిచి చుట్టూ పరికించండి సార్! మిమ్మల్ని నేను ఎంత స్టడీ చేశానో ఇంకా అర్థం కాలేదా? ఏ వేళలోనైనా మీరు నన్ను కలుసుకోదలిస్తే మీ విజిటింగు కార్డుకి సెంటు పూసి మా మెయిల్ బాక్సులో వెయ్యండి. ఎలక్ట్రానిక్ సిస్టమ్ కంప్యూటరైజుడుగా ఆపరేట్ అయి మరుక్షణం తలుపులు తెరుచుకుంటాయి. మిమ్మల్ని ఎవరూ అభ్యంతర పెట్టరు. నా బాహువులు మీ కౌగిలి కోసం నిరంతరం ఎదురు చూస్తూనే వుంటాయి. బైబై."

* * *

తర్వాత కేంపుల మీద కేంపులు ఢిల్లీ, లండను, పారిస్, స్టాక్‌హోమ్. ఒకటేమిటి? యూరపంతా తిరిగేను.

"కాస్త కాళ్లు పట్టు డియర్" మా ఆవిడ గారాబాలు పోతోంది.

ప్రయాణాలతో నేను చచ్చి చచ్చి వున్నా ఆ కోరిక తీర్చకపోతే మూడో ప్రపంచయుద్ధం తప్పదు.

హసాజింగువిషను 600 హెర్ట్జ్ వద్ద ఆన్ చేసి పిక్కలు పట్టసాగాను.

"అంత శ్రమపడకపోతే డాక్టర్ని సంప్రతించవచ్చుగా?" ధైర్యంచేసి అడిగాను. ఏ కళనివుందో సరేనన్నది. మర్నాడు దగ్గరుండి టెస్టు జరిపించి ఇంటికి పంపాను.

లేడీ డాక్టరు ప్రశ్నార్థకంగా కనుబొమలెగరేసిన నన్ను చూసి నవ్వుతూ అంది–

"ఏమిటి సార్? మీకు సెకండ్ యూత్ బలే ఊపందుకున్నట్టు వుందే? ఈ వయసులో మీరేం "కేసనోవా" అనుకుంటున్నారా? కాస్త రొమాన్సు ఫ్రీక్వెన్సీ తగ్గించండి సార్! మరీ విడవకుండా రోజుకి నాలుగు సార్లా? రెండు వారాల్లో ఒక్క రోజు కూడా ఇంటర్వెల్ ఇవ్వరా?"

నేనొక వెధవ నవ్వు నవ్వి బయటపడ్డాను. నైతిక విలువలపై నాకున్న బూజుపట్టిన భావాలన్నీ పటాపంచలైనాయి.

మబ్బు తొలగి వెన్నెలరేడు వెలుగు కిరణాలని చల్లగా వెదజల్లుతున్నాడు. నా కారు "ముందు బంగళా" వద్ద ఆపాను. కోటు జేబులోంచి సెంటు కార్డు తీసి మెయిల్ బాక్సులో వేశాను. స్వర్గద్వారాలు తెరుచుకున్నాయి. సందిగ్ధత లేకుండా కుడిపాదం ముందుగా మోపాను. ◆

◆ శ్రీ... సూక్తం ◆

"షట్ శతంతు గణే శస్య"

జీవుడు ప్రతి దినము 21,600 సార్లు శ్వాసించును, అందు ఉదయమునందు 600 శ్వాసకాలము (హంసలు) గణపతికి సమర్పణ కావించినచో ఆయుష్షు వృద్ధి అగును.

– యనమండ్రు వేణుగోపాలశాస్త్రి

భాగ్యవంతులు

తం గణపతిం యో నిస్మరతి లోకే
సంతత మభాగ్యో మజ్జతి సశోకే!

మహా గణపతిని విస్మరింపక
సదా స్మరించువారు
శోకములనుండి విముక్తిచెంది
సదా సౌభాగ్యవంతులగుదురు

– కాస్యకంత, వాసిష్ట గణపతి

అన్నీ ఒకటే!

శరీరములు అనేకము – ఆత్మ ఒకటే!
నక్షత్రములు అనేకము – ఆకాశము ఒకటే!
దేశములు అనేకము – భూమి ఒకటే!
మతములు అనేకము – ప్రాణము ఒకటే!
ప్రాణులు అనేకము – ప్రాణము ఒకటే!

– శ్రీ విద్యాప్రకాశనందగిరి స్వామి!

చక్కని మార్గము

నిద్రలేవగనే దైవప్రార్థన చేయుము
పరుండుటకు ముందుగా దైవప్రార్థన చేయుము
దైవ భావముతో రోజంతయు గడుపుము
దేవుని పొందుటకిదియే చక్కని మార్గము

జీవితంలో A, B, C

A - Always – ఎల్లప్పుడు.
B - Be – ఉండుము.
C- Careful – జాగ్రత్తగా.

Always be careful.

"ఎల్లప్పుడు జాగ్రత్తగా నుండుము" (ఇదే ఎల్లరుల జీవితమునందలి ముఖ్యమైన సూత్రములు). ●

– శ్రీ విద్యాప్రకాశనందగిరి స్వామి

సేకరణ: మాచిరాజు వేణుగోపాల్